ప్రజాశక్తి

శనివారం 13 డిసెంబర్ 2025 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

కాలయాపన

- 22ఎ జాబితాలో వేలాది ఎకరాల భూములు
- పట్టాదారు పాస్‌బుక్‌లు అందక అవస్థలు
- అసైన్డ్ భూముల అక్రమాలపై రీ వెరిఫికేషన్

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెబుతూ ప్రభుత్వం కాలయాపన చేయడం సమస్యగా మారింది. ప్రయివేటు భూములు 22ఎ జాబితా నుంచి తొలగించడంలో నిర్లక్ష్యం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. మరోపక్క పట్టాదారు పాస్‌బుక్‌లు అందక రీ సర్వే గ్రామాల్లోని వ్యవసాయ భూముల హక్కుదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోపక్క ఫ్రీ హోల్డ్ అసైన్డ్ భూముల రీ వెరిఫికేషన్‌కు రెవెన్యూ యంత్రాంగం కసరత్తు మొదలెట్టింది.

ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం అవ్వకుండా ఉండటానికి నిషేధిత భూముల జాబితా 22ఎ సెక్షన్‌ను ప్రభుత్వాలు తీసుకొచ్చింది. అయితే విచారణ చేయకుండానే ప్రయివేటు భూములను రెవెన్యూ యంత్రాంగం నిషేధిత జాబితాలో చేర్చడం సమస్యగా మారింది. జిల్లాలో 22 ఎ (1) (ఇ)లోని 11839 సర్వే నంబర్లలోని 18,431.28 ఎకరాల షరతులగల పట్టా భూములను 2022లో నిషేధిత జాబితా నుంచి తొలగించారు. ఈ తరహాకు చెందిన మరో 999 సర్వే నంబర్లలోని 1145.70 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఈ జాబితా నుంచి తొలగించిన (ఫ్రీ హోల్డ్)భూములనే తిరిగి నిషేధిత జాబితా (హోల్డ్)లో చేర్చింది. ఇక తొలగింపు ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. 22 ఎ (1) (బి) అనాధీన భూముల జాబితాలో కోడూరు, నాగాయలంక మండలాల్లో సుమారు 27 వేల 800 ఎకరాలు అక్రమంగా నిషేధిత జాబితాలో చేరిన భూములున్నాయి. నిషేధానికి ముందు పలు రిజిస్ట్రేషన్‌లు జరిగిన రైతుల భూములు (మిగతా 2లో)

నేడు 'లేబర్ కోడ్స్'పై సదస్సు

హాజరుకానున్న సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ గోపాల్‌గౌడ్

విజయవాడ: సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా నండూరి ప్రసాదరావు మెమోరియల్ ఆధ్వర్యాన శనివారం విజయవాడలో 'లేబర్ కోడ్స్'పై సదస్సు జరుగుతుంది. గవర్నరుపేట రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం (3వ అంతస్తు)లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సులో ప్రధాన వక్తగా సుప్రీంకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ వి.గోపాల్‌గౌడ్ పాల్గొంటారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, ఎంబివికె కార్యదర్శి పి.మురళీకృష్ణ అధ్యక్షత వహిస్తారు.

జిఒ 42 రద్దు చేయాలి

- భవానీ ఐలాండ్ ప్రైవేటీకరణ తగదు
- భూపందేరాలు, కబ్జాల్లో రికార్డు బద్దలు కొట్టిన కూటమి ప్రభుత్వం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు

ప్రజాశక్తి - విజయవాడ

భవానీ ఐలాండ్ భూమిని లీజు పేరుతో ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వం జీవో 42ను విడుదల చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు విమర్శించారు. భవానీ ద్వీపం భూమి పేరుకు పదెకరాలు మాత్రమేనని లీజులో పేర్కొన్నా మొత్తం 230 ఎకరాలను ప్రభుత్వం ధారాదత్తం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూమి విలువ సుమారు రూ.4,600 కోట్లు ఉంటుందన్నారు. ఇప్పటికే దీనిని 'విశ్వనాథ్ అవెన్యూస్' అనే ప్రభుత్వ పెద్దలకు చెందిన బినామీ సంస్థకు లీజుకు ఇచ్చారన్నారు. నగరంలోని శ్రీశ్రీ భవన్లో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. 2012లో భవానీ ఐలాండ్‌ను ప్రైవేటీకరించినప్పుడు టిడిపి నాయకులు వ్యతిరేకించారని బాబురావు గుర్తుచేశారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అక్రమాలను మించి కూటమి ప్రభుత్వం పద్దెనిమిది నెలల్లోనే భూ కబ్జాలు, అక్రమాల్లో రికార్డు బద్దలు కొట్టిందన్నారు. విజయవాడ పాత బస్టాండ్ స్థలాన్ని 137 జీవో ద్వారా రూ.400 కోట్ల విలువైన ఆర్‌టిసి ఆస్తిని లులు మార్ట్‌కు కట్టబెట్టిందన్నారు. బృందావన్ కాలనీలోని మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలో గల రాఘవేంద్ర మఠం పేరుతో ఉన్న సుమారు రూ.25 కోట్ల విలువైన వెయ్యి చదరపు గజాల స్థలాన్ని అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ఇంకా అనేక దేవాదాయ భూములను కట్టబెట్టడానికి ప్రభుత్వం పూనుకుంటోందన్నారు. గొల్లపూడిలో 30 ఎకరాల స్థలంపై 'పెద్దల' కన్ను పడిందన్నారు. మరోవైపు పర్యాటక రంగం (మిగతా 2లో)

భవానీ ఐలాండ్ ప్రైవేటీకరణ జిఒ కాపీని మీడియాకు చూపుతున్న సిపిఎం నేతలు సిహెచ్.బాబురావు, డి.కాశీనాథ్

ఉత్సాహంగా గన్నవరం బాలోత్సవం

గన్నవరం బాలోత్సవం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో శుక్రవారం జరిగింది. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని 54 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి రెండు వేల మందికి పైగా విద్యార్థులు బాలోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కళారూపాలు, వారి సృజనాత్మకత అందరినీ కట్టిపడేశాయి. నాలుగు వేదికలపై 32 రకాల ఈవెంట్లను నిర్వహించారు.

వార్త 5లో

పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులు

మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రం అనుకూలంగా ఉందని, ఈ అవకాశాన్ని పెట్టుబడిదారులు అందిపుచ్చుకుని పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో మూడు రోజుల పాటు నిర్వహించే ఏపీ ఛాంబర్స్ బిజినెస్ ఎక్స్‌పో-2025ను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం సింగిల్ విండో ద్వారా 21 రోజుల్లోపే ప్రభుత్వం అనుమతులు ఇస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పారదర్శక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వ్యవస్థ, విజనరీ లీడర్ షిప్ కారణంగా రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ప్రభుత్వం ఇప్పుడు స్పీడ్ ఆఫ్ బిజినెస్ నినాదంతో ముందుకు సాగుతోందన్నారు. పరిశ్రమలు స్థాపనకు పెట్టుబడిదారులు ఆలోచన చేయగానే వారి అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా వారికి మార్గనిర్దేశానికి సింగిల్ విండో విధానంతో ప్రభుత్వం (మిగతా 2లో)

ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న మంత్రి పార్థసారథి

సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయండి

అంగన్‌వాడీల ధర్నాలో నేతల డిమాండ్

ప్రజాశక్తి-విజయవాడ

అంగన్‌వాడీలకు సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయకుంటే మళ్లీ ఉద్యమిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ హెచ్చరించారు. అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు, వేసవి సెలవులు అమలు చేయాలని కోరుతూ ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఆరు ప్రాజెక్టుల నుంచి వేలాది మంది అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్లు ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మీ అధ్యక్షత వహించగా ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత సమ్మెకాలపు ఒప్పందాలను (మిగతా 2లో)

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

మొదటిపేజీ తరువాయి

కాలయాపన

ఈ జాబితాలో చేర్చారు. ప్రయివేటు భూములు నిషేధిత జాబితాలో పడటంతో భూముల క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. సంబంధిత రైతులకు ప్రభుత్వ రాయితీలు అందడం లేదు. ఈ భూములపై బ్యాంకు, ప్రయివేటు రుణాలు తీసుకోవడానికి కుదరక రైతులు అవస్థలు పడుతున్నారు. కృష్ణాజిల్లాలో 502 రెవెన్యూ గ్రామాల్లో 290 గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది. రీ సర్వే గ్రామాల్లో పట్టాదారు పాస్‌బుక్‌లు అందకపోవడంతో బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోలేకపోతున్నామని వాపోతున్నారు. ఈ నేపథ్యంలోనే తమ భూములను నిషేధిత జాబితాల నుంచి తొలగించాలని, పట్టాదారు పాస్‌బుక్‌లు అందించాలని కోరుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)లో అధికంగా ధరఖాస్తులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నిషేధిత భూములపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాజాగా ప్రభుత్వం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చెప్పడం చర్చించనీయాంశమైంది.

అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్‌పై రీ వెరిఫికేషన్ !

జిల్లాలోని 26 మండలాల్లో 52,880.32 ఎకరాల ఎస్సైన్డ్ భూములున్నాయి. అసైన్డ్ భూములు కొనడం, అమ్మడంపై ఉన్న నిషేధాన్ని గత ప్రభుత్వం ఏకపక్షంగా తొలగించింది. ప్రభుత్వం అందించిన పట్టా ఆధారంగా వాస్తవ లబ్ధిదారుల భూములను మాత్రమే ఫ్రీ హోల్డ్ చేస్తామని ప్రకటించింది. 3,393.39 ఎకరాలను ఫ్రీ హోల్డ్‌కు జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపారు. 682.54 ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భూముల ఫ్రీ హోల్డ్‌లో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ తిరిగి నిషేధిత జాబితాలో పెట్టింది. క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి బాపులపాడులో 128 ఎకరాలు, గన్నవరంలో 30 ఎకరాలు అక్రమంగా నిషేధిత జాబితా నుంచి తొలగించారని గుర్తించారు. తాజాగా ఈ భూములపై మరోసారి ప్రభుత్వం రీ వెరిఫికేషన్ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో రెవెన్యూ యంత్రాంగం ఫ్రీ హోల్డ్ అయిన ఎస్సైన్డ్ భూముల పరిశీలనకు సిద్ధమవుతోంది.

జిఒ 42 రద్దు చేయాలి

అభివృద్ధి పేరుతో బరంపార్క్‌లో 44 రూమ్‌లతో ఉన్న హరిత రిసార్ట్స్ ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తోందన్నారు. భూములు కట్టబట్టడమే కాకుండా వారందరికీ స్టాంప్ డ్యూటీ మినహాయింపు జిఎస్‌టి వెనక్కి ఇవ్వటం, విద్యుత్ ఛార్జీలు తగ్గింపు వంటి రాయితీలు కల్పించిందని చెప్పారు. మరోవైపు ప్రైవేటు భూములను అధికార పార్టీ నేతల అండతో కబ్జా చేస్తున్నారని తెలిపారు. భవానీపురం జోజినగర్‌లోని రూ.200 కోట్ల విలువైన 2.17 ఎకరాల స్థలంలోని 42 గృహాలను ప్రభుత్వ యంత్రాంగం, నాయకుల అండదండలతో కూల్చివేశారని తెలిపారు. ఎన్నడూ లేని బుల్డోజర్ సంస్కృతిని విజయవాడకు తీసుకొచ్చారని మండిపడ్డారు. ఇదేరీతిలో శాతవాహన కళాశాల భవనాలను కూడా కూల్చివేశారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ శాతవాహన కళాశాల భవనాలను కూల్చివేసి అత్యంత విలువైన ఐదెకరాల స్థలాన్ని కబ్జా చేశారన్నారు. బీఆర్‌టిఎస్ రోడ్డులో ఉన్న 6 ఎకరాల ఎస్ఆర్ఆర్ కళాశాలకు చెందిన స్థలాన్ని కొందరు కబ్జా చేశారని చెప్పారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు వారికి అండగా నిలవడం దారుణమన్నారు. లీజుల పేరుతో మున్సిపల్ స్థలాలను బడా కార్పొరేట్లకు, సంస్థలకు అప్పగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే భవానీ ఐలాండ్ ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి స్థలాన్ని లులు మాల్‌కు కట్టబెట్టే జిఒ 137 రద్దు చేయాలని, శాతవాహన కళాశాల స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడపాలని కోరారు. ఎస్ఆర్ఆర్ కళాశాల స్థలాన్ని పరిరక్షించాలన్నారు. జోజినగర్ గృహాల బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వ స్థలాలను ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగించాలని డిమాండ్ చేశారు. భూపందారం, కబ్జాలకు వ్యతిరేకంగా ప్రజలను కలుపుకుని పోరాడతామని చెప్పారు.

పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులు

చురుగ్గా అనుమతులు ఇస్తుందన్నారు. పెట్టుబడిదారుల విశ్వాసాన్ని, నమ్మకాన్ని చూరగొనటం ద్వారా యువతకు లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య, ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈవో డాక్టర్ గడ్డం శేఖర్‌బాబు, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవో ఎం.విశ్వ, ఏపీ స్టార్ హోటల్స్ అధ్యక్షులు ఆర్.వీరాస్వామి, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పి.భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ బి.రాజశేఖర్, కార్యదర్శి టిహెచ్.సుబ్బారావు, కోశాధికారి ఎస్.అక్కయ్య నాయుడు పాల్గొన్నారు.

సిఎంను కలిసిన క్రెడాయి బృందం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: రాష్ట్రంలో నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలను అభినందిస్తూ క్రెడాయి ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందం సిఎం నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సమావేశంలో క్రెడాయి రాష్ట్ర అధ్యక్షుడు బాయన శ్రీనివాసరావు, ఛైర్మన్ బుడ్డిగా శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రాంబాబు పాల్గొన్నారు.

సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయండి

అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరిస్తామని, వేతనాలు పెంచుతామని ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలైనా అంగన్‌వాడీల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా 2019 నుంచి వేతనాలు పెరగలేదని, ఇప్పటికైనా తక్షణం అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాప్‌ల భారాన్ని తగ్గించి, ఒక యాప్‌గా మార్చాలని, అలాగే అంగన్‌వాడీలకు తీవ్ర ఇబ్బందిగా తయారయిన ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని కోరారు. పెన్షన్ డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్సికెహెచ్ సుప్రజ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు కానందున అంగన్‌వాడీలు పలు రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం వల్ల అర్హులకు ప్రమోషన్లు రావడం లేదని పేర్కొన్నారు. అంగన్‌వాడీల వేతనాలు, ఇతర న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి జైనీ రత్నకుమారి, సిఐటియు సెంట్రల్, తూర్పు సిటీల కార్యదర్శులు కె దుర్గారావు, ఎన్ నాగేశ్వరరావు, యూనియన్ నాయకులు ఉమాదేవి, పి పద్మ, సరళ, శారద, వెంకట్రావమ్మ, పుష్పకుమారి, నాగమణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I KALAVALA VIJAYAWADA KISHORE KUMAR(Old name)S/o.KALAVALA MURA HARI RAO.H-no:1-55-7-1, 3rd Line Honda Showroom Gullapalli Enclave Tiruvuru, N T R District, State Andhara Pradesh. I have changed my name as KALAVALA VIJAYA NANDA KISHORE KUMAR. Here ofter my name changed known as KALAVALA VIJAYA NANDA KISHORE KUMAR S/o.KALAVALA MURA HARI RAO.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టు సూర్యాపేట నందు
M.V.O.P No. 55 of 2025

బిట్వీన్:-
Mogilicherla Srinu
.....పిటీషనర్
మరియు
Kamineni SubbaRao and others
.....రెస్పాండెంట్స్

టు,
R No-1
Kamineni SubbaRao S/o: Saidulu, Age: 48 years, Occ: RTC Driver, R/o: Thorgunta Palem Village, Jaggaiah pet Town, N.T.R District, A.P State

పై పిటీషనర్ మీపై పిటీషన్ పై కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినా తామీలు కావడంలేదు కావునా ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తం **తేది: 03-02-2026 న వాయిదా కలదు** ఆరోజు ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు కాగలరు లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును

//కోర్టు వారి ఆనుమతితో//

పత్తిపాక శ్రీనివాసరావు
అడ్వకేట్, సూర్యాపేట
సెల్: 9000120525

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టు సూర్యాపేట నందు
M.V.O.P No. 56 of 2025

బిట్వీన్:-
Kukkadapu Sandeep
.....పిటీషనర్
మరియు
Kamineni SubbaRao and others
.....రెస్పాండెంట్స్

టు,
R No-1
Kamineni SubbaRao S/o: Saidulu, Age: 48 years, Occ: RTC Driver, R/o: Thorgunta Palem Village, Jaggaiahpet Town, N.T.R District, A.P State

పై పిటీషనర్ మీపై పిటీషన్ పై కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినా తామీలు కావడంలేదు కావునా ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తం **తేది: 03-02-2026 న వాయిదా కలదు** ఆరోజు ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు కాగలరు లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును

//కోర్టు వారి ఆనుమతితో//

పత్తిపాక శ్రీనివాసరావు
అడ్వకేట్, సూర్యాపేట
సెల్: 9000120525

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టు సూర్యాపేట నందు
M.V.O.P No. 57 of 2025

బిట్వీన్:-
Jillepally Babu
.....పిటీషనర్
మరియు
Kamineni SubbaRao and others
.....రెస్పాండెంట్స్

టు,
R No-1
Kamineni SubbaRao S/o: Saidulu, Age: 48 years, Occ: RTC Driver, R/o: Thorgunta Palem Village, Jaggaiahpet Town, N.T.R District, A.P State

పై పిటీషనర్ మీపై పిటీషన్ పై కోర్టులో దాఖలు చేసినారు. మీకు పలుమార్లు నోటీసులు పంపినా తామీలు కావడంలేదు కావునా ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీ హాజరు నిమిత్తం **తేది: 03-02-2026 న వాయిదా కలదు** ఆరోజు ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గానీ న్యాయవాది ద్వారా కానీ హాజరు కాగలరు లేనిచో మీకు పరోక్షముగా తీర్మానించబడును

//కోర్టు వారి ఆనుమతితో//

పత్తిపాక శ్రీనివాసరావు
అడ్వకేట్, సూర్యాపేట
సెల్: 9000120525

In The Court of The Civil Judge (Senior Division) Kavali.
O.S.NO: 127/2010

Between :
G.Kanthamma
and others - Plaintiff
Vs
B.Radhakrishnareddy (died)
and others - Defendents

To,
D8) Bommareddy Prasadreddy,
S/o Late **Radhakrishnareddy,**
D9) Bommareddy Subbareddy,
S/o Late **Radhakrishnareddy,**
D10) Bommareddy Bhavani,
D/o Late **Radhakrishnareddy,**
D8, D9, D10, are residing at PedaOgiralaVillage, Vuyyuru Mandal, Krishna District. అనువారికి,

ఈ నంబరున వాది మీపై దావా అర్జీ దాఖలు చేసి యున్నందున మీకు నోటీసు నిమిత్తం **తే29-12-2025** దికి వాయిదా వేయబడి ఉన్నది. **ఆ దినం పగలు 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల నీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు
ఎన్.ఎన్. కిరణ్ కుమార్
వాదితరపు న్యాయవాది, కావలి,
ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
భారతినగర్ బ్రాంచి-64060
డి.నెం.54-15-9/1, సర్వీస్ రోడ్డు, భారతినగర్ రింగు రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో పాటు చదవబడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేలం అమ్మకపు నోటీసు.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **భారతినగర్ బ్రాంచి (64060)** కు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిక దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.30-12-2025**న అస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 30-12-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు
(10 ని॥ల అపరిమిత స్వీయ పాడిగింపులతో)

1) ఋణగ్రహీత(లు)/సహ-అప్లికెంట్(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) (శ్రీ సురేష్ గోపి, తండ్రి: రాఘవేంద్రరావు, డోర్ నెం.1-4-186/3, ఆర్.టి.సి వర్క్‌షాప్ రోడ్డు, రేపాకవారి వీధి, విజయవాడ-520012. (లేదా) **2) (శ్రీ సురేష్ గోపి,** తండ్రి: రాఘవేంద్రరావు, ఫ్లాట్ నెం. 401, 3వ అంతస్తు, ఆర్.ఎస్. నెం. 83/5, కృపా రెసిడెన్సీ, ప్రసాదంపాడు, విజయవాడ-520009. **3) (శ్రీమతి అర్జా చందన,** భర్త: సురేష్ గోపి, డోర్ నెం. 1-4-186/3, ఆర్.టి.సి వర్క్‌షాప్ రోడ్డు, రేపాకవారి వీధి, విజయవాడ-520012. **4) (శ్రీమతి అర్జా చందన,** భర్త: సురేష్ గోపి, ఫ్లాట్ నెం.401, 3వ అంతస్తు, ఆర్.ఎస్. నెం. 83/5, కృపా రెసిడెన్సీ, ప్రసాదంపాడు, విజయవాడ-520009. **హామీదారులు: నిల్.**

బకాయి మొత్తం: రూ.45,01,882.85 (అక్షరాలా నలభై ఐదు లక్షల ఒక్క వెయ్యి ఎనిమిది వందల ఎనభై రెండు రూపాయల ఎనభై ఐదు పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం **ది. 30-09-2025** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: 1: కృష్ణాజిల్లా సబ్-రిజిస్ట్రార్ ఫైల్, విజయవాడ తూర్పు (గుణదల), ప్రసాదంపాడు గ్రామం మరియు పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 83/5, డోర్ నెం.10-4/3 కి సమీపంలో దక్షిణ భాగంలో 1045.63 చ.గ.లలో పెద్ద విస్తీర్ణంలో 484.44 చ.గ.లలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటాలో గల 34.60 చ.గ.ల ఇంటి స్థలం, మరియు పెద్ద విస్తీర్ణం 484.44 చ.గ.ల స్థలం శ్రీ గోపి సురేష్ మరియు (శ్రీమతి అర్జా చందన గార్ల పేరున కలదు. **హద్దులు: తూర్పు:** 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** కేతేపల్లి సావిత్రి దేవి గారి ఆస్తి, **పడమర:** బోయపాటి శ్రీనివాసరావు మరియు అప్పారావు గారి ఆస్తులు, **ఉత్తరం:** పోతునూరి రాజ్యలక్ష్మి గారి ఆస్తి.

2. ప్రసాదంపాడు పంచాయతీ ఫైల్‌పై ఏ షెడ్యూల్‌లో ఆస్తి, డిఎస్.నెం.120/2013, ఆమోదించబడిన ప్లాన్ ప్రకారం నిర్మించబడిన కృపా రెసిడెన్సీ అనే గ్రూప్ హౌస్, మూడవ అంతస్తులో 840.0 చ.అ.ల ప్లింత్ ఏరియా, 90 చ.అ.ల కామన్ ఏరియా, 20 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో నీరు, డ్రైనేజీ, మార్గాలు మరియు మెట్లు మొదలైన వాటిపై సాధారణ వినియోగాలు గల ఫ్లాట్ నెం.401 లో గల శ్రీ గోపి సురేష్ మరియు శ్రీమతి అర్జా చందన పేరున గల ఫ్లాట్ ఈ దిగువ హద్దులలో: **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం.402 మధ్య ఉమ్మడి గోడ.

రిజర్వు ధర (రూ.): రూ. 30,48,000/-, ధరావత్తు ధర (రూ.): రూ. 3,04,800/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

2) ఋణగ్రహీత(లు)/సహ-అప్లికెంట్(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు): 1) (శ్రీ నల్ల సురేంద్ర నాథ్, డోర్ నెం.26-11-19, హిందీ వీధి, గాంధీనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520003. (లేదా) **2) (శ్రీ నల్ల సురేంద్ర నాథ్,** ఫ్లాట్ నెం. 403, 3వ అంతస్తు, వైష్ణవి ఎన్‌క్లేవ్, బైపాస్ రోడ్డు, గ్యాస్ గోడౌన్ దగ్గర, కంకిపాడు గ్రామం మరియు పంచాయితీ, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-522501.

బకాయి మొత్తం: రూ. 11,91,762.76/- (అక్షరాలా పదకొండు లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల అరవై రెండు రూపాయల డెబ్భై ఆరు పైసలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం **ది.30-09-2025** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా సబ్-రిజిస్ట్రార్ ఫైల్, కంకిపాడు గ్రామం & పంచాయతీ, సబ్ డివిజన్ తరువాత గల ఆర్.ఎస్.నెం.75/1బి & 82/1సి, 4694.8 చ.గ.ల పెద్ద విస్తీర్ణంలో విభజించబడిన మరియు పేర్కొనబడని వాటా గల 46.94 చ.గ.లలో ఇంటి స్థలంకు హద్దులు: **తూర్పు:** బయన వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **దక్షిణం:** ఎస్. కమల కుమారి గారి భూమి కొంత వరకు మరియు బి.వెంకట సాంబశివరావు మరియు ఇతరుల భూమి, **పడమర:** 200 అడుగుల వెడల్పు బై-పాస్ రోడ్డు, **ఉత్తరం:** ఈ ఆస్తి యొక్క పంట బోదే మరియు ఇతరుల ఆస్తి.

షెడ్యూల్-బి: వైష్ణవి ఎన్‌క్లేవ్, 3వ అంతస్తు, 756 చ.అ.ల ప్లింత్ ఏరియా, 167 చ.అ.ల కామన్ ఏరియా, 100 చ.అ.ల పార్కింగ్ ఏరియా, సాధారణ సౌకర్యాలతో నిర్మించబడిన ఫ్లాట్ నెం.403కు హద్దులు: **తూర్పు:** ఖాళీ స్థలం కొంత వరకు మరియు మెట్లు కొంత వరకు, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఖాళీ స్థలం.

రిజర్వు ధర (రూ.): రూ. 15,64,000/-, ధరావత్తు ధర (రూ.): రూ. 1,56,400/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ నెం. 8885644617 (మేనేజర్), మెయిల్ ఐడి: ubin0564061@unionbankofindia.bank.in లలో సంప్రదించవచ్చు.

తేది: 10-12-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 13 డిసెంబర్ 2025

కనీస వేతనాలు అమలు చేయకుంటే ఉద్యమం ఉధృతం

● అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : అంగన్వాడీలకు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి మాట్లాడుతూ 2023 డిశంబర్‌లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించామని సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తానని అప్పటి ప్రభుత్వం అధికారులు మినిట్స్ ఇచ్చారనీ, అయినా నేటి వరకు వేతనాలు పెంచలే దన్నారు. అలాగే అంగన్వాడిలకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ఎన్నో విధాలుగా నష్ట పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం చెబుతున్నట్లుగా ప్రభుత్వ తమను ఉద్యోగులుగా అయిన గుర్తించాలని, లేదంటే సంక్షేమ పథకాలైనా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం కనీస వేతనం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు సంఘీభావం తెలిపిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల .వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగ న్వాడిల న్యాయమైన డిమాండ్స్ కోసం చేసే ఉద్యమాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుంద న్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ,పవన్ కల్యాణ్ లు అంగన్వాడిలకు ఎన్నో వాగ్దానాలు చేశారని ఇప్పుడు వారు ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు. శీలం నారాయణరావు,

ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సిఐటియు జిల్లా కోశాధికారి. బూర సుబ్రహ్మణ్యం ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. సురేష్ , కె వి గోపాలరావు, మచిలీపట్నం మండలం సిఐటియు కన్వీనర్ సిహెచ్ జయరావు లు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ ధర్నాలో అంగన్వాడీ ప్రాజెక్ట్ లీడర్స్ నాగమణి, శివకుమారి, రాజ రత్నం, లక్ష్మి, నాంచారమ్మ, గీత, సత్యవతి, ఉమారాణి, ప్రసన్నలక్ష్మి, జిల్లాలో నలుమూలల నుండి అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఇంచార్జి కలక్టర్ ఎం.నవీన్‌కు వినతిపత్రం అందజేశారు.

సఫాయి కర్మచారీల వాహనాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

ప్రజాశక్తి -కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువత సబ్సిడీ పై (4) మురుగు శుద్ధి వాహనాలు పొందేందుకు దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎస్‌కేఎఫ్‌డిసి పథకం ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహన వ్యయం 31,67,326 రూపాయలు అని, ఇందులో 14,16,831.50 రూపాయల సబ్సిడీ లభిస్తుందని చెప్పారు. మిగిలిన 17,50,494.50 రూపాయల మొత్తాన్ని .ఎన్ఎస్‌కేఎఫ్‌డిసి ఋణ గా పొందవచ్చని తెలిపారు. గతంలో లబ్ధిదారులుగా ఎంపికై, ఋణాన్ని చెల్లించడంలో విఫలమైన వారి వాహనాలను పథకం షరతుల మేరకు అర్హులైన కొత్త అభ్యర్థులకు మంజూరు చేస్తామన్నారు. ఆసక్తి, అనుభవం, కింది అర్హతలు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు ఈనెల 20వ తేదీ లోపు, నేరుగా జిల్లా ఎన్‌సి కార్పొరేషన్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకో వాలని చెప్పారు. ఇతర వివరాలకు 9652057244 నంబర్ ను సంప్రదించాలని చెప్పారు.

పన్నులు చెల్లించకపోతే కనెక్షన్లు తొలగింపు : కమిషనర్

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో నివాసం ఉంటూ ఇంటి పన్నులు, మంచినీటి కొళాయి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నవారికి మంచినీటి కొళాయి కనెక్షన్ కరెంటు కనెక్షన్ తొలగిస్తామని నగర కమిషనర్ సిహెచ్ సత్య వెంకట బాపిరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పన్నులు సక్రమంగా చెల్లించే వారి సౌలభ్యం కోసం లంచ్ అవర్ బ్రేక్ లేకుండా నగరపాలక సంస్థ కార్యాలయంలో నిరంతరాయంగా కౌంటర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-మొవ్వ : కూచిపూడిలోని శ్రీసిద్దేంద్రయోగి జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్‌లో 10వతరగతి చదువుతున్న 29 మంది విద్యార్థిని విద్యార్థులకు యుటి ఎఫ్‌లోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే తయారు చేసిన ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ ను యుటిఎఫ్ మొవ్వ మండల ఆడిటర్ పాగోలు రమేష్ బాబు శుక్రవారం ఉచితంగా అందించారు. .ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హై స్కూల్ కూచిపూడి ఇంచార్జి ప్రదానోపాధ్యాయులు కవిత, హిందీ టీచర్ సుమిత, నిర్మలకుమారి, పి డి గిరి మాస్టారు, యుటిఎఫ్ మొవ్వ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం. రవీంద్రబాబు, రత్నగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పాల ఉత్పత్తి దారుల ఆర్థిక అభివృద్ధికి కృష్ణా మిల్క్ యూనియన్ కృషి చేస్తుందని యూనియన్ డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని కవుతరం సొసైటీ నందు సంఘ అధ్యక్షులు వల్లభనేని భాస్కర వెంకట కుటుంబ సుబ్బా రావు అధ్యక్షతన 2025-26 ఆర్థిక సంవత్సరంనకు రెండో విడత బోనస్ ను శుక్రవారం పంపిణీ చేశారు. కృష్ణా మిల్క్ చైర్మన్ చలసాని ఆంజనేయులు విడుదల చేసిన 4 నెలల బోనస్ చెక్కులు పంపిణీ చేశారు. యూనియన్ పాలక వర్గ సభ్యులు వల్లభనేని భాస్కర వెంకట కుటుంబ సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై గుడ్లవల్లేరు క్లస్టర్ పరిధి లోని 98 సంఘాలకు రూ 49,24,491 బోనస్ చెక్కులను పంపిణీ చేశారు. గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణ గోపినాథ్ , సూపర్వైజర్ పెయేటి బసవరాజ కుమార్, వివిధ సంఘాల అధ్యక్షులు, అధ్యక్షురాండ్రులు, వేతన కార్యదర్శులు పాల్గొన్నారు.

189 మందికి ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-ఉంగుటూరు : తేలప్రోలులోని ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అప్పారావుపేటలో ప్రత్యేక శిబిరంలో ఐదవ రోజున (శుక్రవారం) ఒక ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ ఆంధ్రా హాస్పిటల్, దుహిత మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ సంయుక్తంగా నిర్వహించిన ఈ క్యాంప్‌లో గ్రామస్థులకు రక్తపోటు, షుగర్, హృదయ సంబంధిత సమస్యలు, మూత్రపిండాల సమస్యలు, దంత చికిత్సలు వంటి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 189 మంది రోగులు ఈ సేవలను పొందారు.

పామర్రు యుటిఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి-పామర్రు : పామర్రు మండల యుటిఎఫ్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి లంక నరేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మండల యుటిఎఫ్ అధ్యక్షునిగా ఎస్కే మస్తాన్, ప్రధాన కార్యదర్శిగా సొంటి అంక రవి, గౌరవాధ్యక్షులుగా మరీదు సీతారామయ్య,

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

సహ అధ్యక్షులుగా పి. శివకాశి, బి.జ్యోతి, కోశాధికారిగా కే. కిషోర్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘ నిర్మాణంలో విశేష కృషి చేసిన కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణం చేశారు.

వికలాంగులకు ప్రభుత్వ సదుపాయాలను వివరించాలి :డిఇఒ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : వికలాంగులకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా కల్పిస్తున్న సదుపా యాలను, వివిధ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాలని ఎంఈవోలకు జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు తెలిపారు. సమగ్ర శిక్ష, కృష్ణ జిల్లా వారి ఆధ్వర్యంలో సహిత విద్య (దివ్యాంగ విద్యార్థులకు) గురించి మండల విద్యాశాఖాధి కారులు, సమాంతర విభాగాల అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక కృష్ణవేణి ఐటిఐ కాలేజీలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖా ధికారి మాట్లాడుతూ మండల విద్యాశాఖాధికారులు, సహిత

మాట్లాడుతున్న డిఇఒ సుబ్బారావు

విద్యా రిసోర్స్ పర్సన్లు, సహిత విద్య ఉపాధ్యాయుల ద్వారా క్షేత్ర స్థాయిలో తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా ఎడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఆర్. కుముదిని సింగ్, సమగ్ర శిక్ష సహిత విద్య రాష్ట్ర అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పి. వనజ, సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా ఐ. ఈ. కో ఆర్డినేటర్ కళ్లేపల్లి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఎఇ వెంకటేశ్వరరావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : నీటిపారుదల శాఖలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న పులిగడ్డ వెంకటేశ్వరరావు ఆకస్మిక మరణం చాలా బాధాకరమని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం సురేష్ బాబు పులిగడ్డలోని వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధులలో అంకితభావంతో పనిచేస్తూ వెంకటేశ్వరరావు అందరి మన్ననులు పొందారన్నారు. అతని మరణం కుటుంబ సభ్యులతో పాటు ఇరిగేషన్ శాఖకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో అవని గడ్డ మండల పరిషత్ వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

ఉరివేసుకొని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-కంకిపాడు : కడుపునొప్పి తాళలేక యువతి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కంకిపాడులో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ మండలం, గోవిందపురం గ్రామంకి చెందిన తాటికొండ నవనీత, ఆమె పిల్లలకు ఐదు రోజుల క్రితం కంకిపాడు గ్రామంలో ఉన్న తన చెల్లెలు ఇంటికి వచ్చారు. కొద్దిరోజులుగా నవనీత పెద్ద కుమార్తె లోహిత (19) కడుపులో నొప్పితో బాధపడుతూ ఉంది. అయితే నొప్పి భరించలేక శుక్రవారం తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ :

అనుమ తిలేకుండా గ్రామాలలో గాని, పట్టణాల లోగాని రహదారులపై, జన సంచారం ఉండే ప్రదేశాలలో విగ్రహాలను ఏర్పాటు చేస్తే సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని శుక్రవారం బందరు డి.ఎస్.పి సిహెచ్ రాజా ఓ ప్రకటనలో తెలిపారు. బందర్ సబ్ డివిజన్ పరిధిలో విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ఎలాంటి అనుమతులు లేవనీ, కావున ఈ విషయాన్ని ప్రజలందరూ దృష్టిలో ఉంచుకొని పోలీసువారికి సహకరించాలన్నారు. అలాకాకుండా నియమాలు అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం 'ఆరోగ్యం, పరిశుభ్రత'పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఘంటసాల కేవీకే కోఆర్డినేటర్ డా. డి. సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని, పరిశుభ్రత పాటించడం ద్వారానే ఆరోగ్యకరమైన జీవనశైలి సాధ్యమవుతుందని వివరించారు. దైనందిన జీవితంలో ఆరోగ్యం ప్రాముఖ్యతను ఆమె విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కష్ణవేణి, డా. పద్మావతి, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది,పాల్గొన్నారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : వివి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, గుడ్లవల్లేరులోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గత7 రోజులుగా మండలంలోని చిత్రం గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా శుక్రవారం పూర్తయింది. ఈ ఏడు రోజుల వివిధ కార్యక్రమాలపై గ్రామస్తులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. ఎల్. వినోద్ కుమార్‌ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. లక్ష్మణ రావు అభినందిస్తూ, విద్యార్థుల సేవాభావాన్ని ప్రశంసించారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : విద్యార్థులు చిన్న వయసు లోనూ సామాజిక కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపిస్తూ రక్తదానం చేయడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం ఆదిత్య డిగ్రీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపిచంద్, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పఠాన్ హాజ్, అసిస్టెంట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ జైనబ్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

విజయవాడ : పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్ఈ సూర్య నారాయణ అన్నారు. శుక్రవారం విస్సన్నపేటలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను వైభవ్ జ్యువెలరీ అధినేత కె.వి.నాగేశ్వరావు ఆర్థిక సహకారంతో ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రత్నాకర్ మాట్లాడుతూ అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులతో తయారు చేయబడిన స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విస్సన్నపేట మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సిహెచ్ చంటిబాబు ఏ మురళీకృష్ణ యుటిఎఫ్ నాయకులు కే రవిబాబు సిహెచ్ లక్ష్మయ్య, కే జయకర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహజ వనరుల సంరక్షణ ప్రాథమిక బాధ్యత

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పెరుగుతున్న ఇంధన అవసరాలు, తగ్గుతున్న సహజ వనరులు, పర్యావరణ కాలుష్యం వంటి సమస్యలపై ప్రజలు అవగాహన పెంచుకొని సహజ ఇంధన వనరులను కాపాడుకోవాలని హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు అన్నారు. జాతీయ ఇంధన వనరుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కెబిఎన్ కళాశాల ఎన్‌సిసి ఆర్మీ విభాగం, ఎయిర్ వింగ్ విభాగాల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని నారాయణరావు ప్రారంభించి మాట్లాడుతూ.. విద్యుత్‌ను అవసరం ఉన్నప్పుడే వినియోగించడం, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగించడం, పునరుత్పత్తి శక్తి వనరులు (సౌర, గాలి, బయోమాస్) పెంచడం, ఎనర్జీ ఎఫిషియెంట్ పరికరాలు ఉపయోగించడం వంటి చర్యలు ఇంధన సంరక్షణకు తోడ్పడతాయన్నారు. సౌర శక్తి, వాయు శక్తి వంటి పునరుత్పత్తి శక్తి వనరులను వినియోగించాలని తెలిపారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి ఎల్ రమేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఇంధన వనరుల వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె రామకృష్ణ డాక్టర్ ఎంకటేశ్వరరావు, ఎన్‌సిసి విభాగాధిపతి కెప్టెన్ విజయ భాస్కర్, డి పవన్ కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కళ్లే లలిత ట్రస్ట్ సేవలు విస్తృతం చేస్తాం

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : పేదలకు మరింత సహాయం చేయడానికి కళ్లే లలిత ట్రస్ట్ సేవలు విస్తృతం చేస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్లే నాగేశ్వరరావు అన్నారు. స్థానిక కళ్లే లలిత వీధిలో శుక్రవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్లే లలిత విగ్రహానికి ట్రస్ట్ అధ్యక్షుడు కళ్లే నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళ్లే లలిత జ్ఞాపకార్థం కళ్లే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందని, ప్రతి నెలా క్రమం తప్పకుండా పేదలకు అన్నదానం నిర్వహిస్తున్న డైరెక్టర్లు కళ్లే సీతా మహాలక్ష్మి, జయదుర్గ, మేఘవాణిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ ముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - తిరువూరు : ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ తిరువూరు తాలూకా యూనిట్ ఎన్నికలలో మాతంగి ప్రకాష్ బాబు, దద్దనాల రాంబాబు ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సివిఆర్ ప్రసాద్ ప్రకటించారు. శుక్రవారం ఎన్జీవోఎస్ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియ జరగ్గా ఒక ప్యానెల్ నుండి నామినేషన్లు రావటంతో ప్రకాష్ బాబు, రాంబాబు ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. అధ్యక్షులుగా ప్రకాష్, కార్యదర్శిగా రాంబాబు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి సహాయ ఎన్నికల అధికారిగా విజయవాడ సిటీ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ పి.రాజశేఖర్, పరిశీలకులుగా ఆర్.రాజబాబు, ఎన్నికల సిబ్బందిగా మధుసూదన్ రావు పాల్గొన్నారు.

చేనేతకు చేయూత.. వస్త్ర వైభవానికి ఉత్తేజం

- సిల్క్ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో కేశినేని జానకీ లక్ష్మి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : భారతీయ చేనేత కళకు చేయూతనిస్తూ వస్త్ర వైభవానికి కొత్త ఉత్తేజమిస్తూ ఎంతోమంది కళాకారులు తమ కళా నైపుణ్యంతో రూపొందించిన పట్టు వస్త్రాలకు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వేదికైందని, నేత కళాకారులే నేరుగా అమ్మకాలు నిర్వహించడం ద్వారా బయటికంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వస్తున్నాయని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. కేంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఆధ్వర్యంలో స్థానిక ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సిల్క్ ఎక్స్‌పోను శుక్రవారం ఎంపి కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకీ లక్ష్మి ప్రారంభించి పట్టు వస్త్రాల స్టాళ్లను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సిల్క్ ఎక్స్‌పో ద్వారా భారతీయ సంప్రదాయ వస్త్రాల వైభవం నగరవాసులను అలరించనున్నదన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిర్వాహకులు, సెంట్రల్ సిల్క్ బోర్డు విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని ప్రాంతాల కళాకారుల చేతిలో తయారైన వస్త్రాలను ఒకేచోట అందుబాటులో ఉంచడం ద్వారా ఆయా ప్రాంతాల నేత కళాకారులను ప్రోత్సహించడంతో పాటు వస్త్ర ప్రియులకు తక్కువ ధరల్లో మంచి వస్త్రాలను అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. 64 స్టాళ్లతో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత పట్టు వస్త్రాలతో కూడిన ఈ ఎక్స్‌పో ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతుందని, ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సందర్శకులు వీక్షించవచ్చని శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత క్లస్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భవానీ మాల విరమణలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్ష విరమణలు కొనసాగుతున్నాయి. తొలిరోజు లక్ష మందికిపైగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. రెండో రోజు శుక్రవారం కావడంతో భవానీల సంఖ్య తగ్గింది. రానున్న రెండు రోజుల్లో లక్షలాదిమంది భవానీలు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక దుర్గగుడిలో భవాని దీక్ష విరమణల నేపథ్యంలో విఐపి, వీవీఐపీ దర్శనాలను పూర్తిగా రద్దు చేయడంతో సామాన్య యాత్రికులతో పాటు భవానీలు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుంటున్నారు.

ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల : ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించటంలో ప్రభుత్వం కృషి చేస్తుందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.62 లక్షల వ్యయంతో చేపట్టిన ప్రజారోగ్య ఆసుపత్రి భవన నిర్మాణానికి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, సొసైటీ అధ్యక్షులు గుత్తా రత్నం, నాయకులు వేమా వెంకట్రావు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను నమ్మొద్దు

- నగరాల కార్పొరేషన్ డైరెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: భవానీ దీక్షల విరమణ సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా నిరంతరాయంగా సేవలందిస్తుందని నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుభాని కిరణ్ కుమార్, దుర్గగుడి పాలకమండలి సభ్యురాలు సుకాసి సరితా తెలిపారు. ఓ ప్రముఖ తెలుగు దినపత్రిక, ఛానెల్ అసత్యాలను పలకడమే ఎజెండాగా వైసిపి ముసుగులో కొందరు వ్యక్తులు చేస్తున్నటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని హితవు పలికారు. దేవస్థానం ఈవో, చైర్మన్, పాలక మండలి సభ్యులు అమ్మవారి దీక్షను పాటిస్తూ సేవ చేస్తున్న వారిపై దుష్ప్రచారాలు చేయటం తగదని విజ్ఞప్తి చేశారు. మూడు వెండి సింహాలు మాయం, తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి, పరకామణిలో దొంగతనం వంటి వాటిని చిన్న తప్పులు అని సమర్థిస్తున్న నేతలు మనోభావాలను అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నవిరి మహేష్ ప్రత్యేక శనీశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు బెవర రవికుమార్ , సుకాశి రమణ. రాయన చిన్న కొల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

14న డయాబెటీస్ నివారణపై సదస్సు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : డయాబెటీస్ కారణంగా తలెత్తే అనేక రుగ్మతలు, వాటి నివారణ తదితర అంశాలపై చర్చించేందుకు ఈ నెల 14న ఆదివారం విజయవాడ వేదికగా జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ డయాబెటీస్ ఫెడరేషన్ (ఏపిడీఎఫ్ కాన్-2025), ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎపిడీఎఫ్ కాన్ ప్రెసిడెంట్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. సూర్యారావుపేటలోని వెంకటరత్నం వీధిలో ఉన్న ఆరిజన్ ఎండోక్రైన్ హాస్పటల్‌లో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. లబ్బీపేటలోని హోటల్ జీఆర్టీ గ్రాండ్‌లో జరిగే ఏపిడీఎఫ్ కాన్ సదస్సుకు 500 మంది ప్రముఖ వైద్యులు తరలివస్తారని, 20 మంది జాతీయ వక్తలు పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. జిఎల్‌పి ఎస్‌లాగ్ అందుబాటులోకి వచ్చాక డయాబెటీస్‌కు సంబంధించి ఉత్తమ ఫలితాలు కనబడుతున్నాయని తెలిపారు. ఎపిడీఎఫ్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ యలమంచి ఐశ్వర్య మాట్లాడుతూ.. జిఎల్‌పి ఎస్‌లాగ్ ఆవిష్కరణతో డయాబెటీస్ రోగులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. సెమినార్‌లో భాగంగా డాక్టర్ ఎల్.శ్రీనివాస మూర్తికి గోల్డ్ మెడల్‌ను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో డాక్టర్ యలమంచి హిమన, డాక్టర్ అమూల్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో జరిగిన ఎనిమిదవ అమరావతి బాలోత్సవ ముగింపు సభలో ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థులు అమరావతి బాలోత్సవ పోటీల్లో పాల్గొని విజయం సాధించారు. వీరందరికీ కొండపల్లి పట్టణ అమరావతి బాలాజీ కమిటీ అభినందనలు తెలియజేసింది. విజేతలలో కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు, కొండపల్లి క్రాంతి హైస్కూల్ విద్యార్థులు, గుంటుపల్లి సెయింట్ ఆన్స్ సిబిఎస్ హై స్కూల్ హైస్కూల్ విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు బాలోత్సవ పోటీల్లో విజయం సాధించినందుకు బాలోత్సవ కార్యదర్శి వెనిగళ్ళ మురళీమోహన్, బాలోత్సవ కమిటీ సభ్యులు పెట్ల కామేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

ఫార్మా కర్మాగారాలు తనిఖీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణ సమీపంలోని ఆటోనగర్‌లో ఉన్న కెమికల్, ఫార్మా కర్మాగారాలను శుక్రవారం నందిగామ ఆర్డీవో బాలకృష్ణ, విజయవాడ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శ్రీనివాసులు తనిఖీలు నిర్వహించారు. ఇటీవల రసాయన కర్మాగారాలను మూసివేయాలని జగ్గయ్యపేటలోని పలు ప్రాంతాల ప్రజలు కోదాడ రోడ్డులో ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీంతో అధికారులు తనిఖీలు నిర్వహించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : జెవివి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: విజ్ఞాన్ హైస్కూల్‌లో ప్రారంభమైన ఆటల పోటీలు రెండవ రోజు శుక్రవారం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నారు. క్రీడా ప్రాంగణాన్ని స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి సందర్శించి మాట్లాడారు. నిత్యం చదువుతో ఒత్తిడిలో ఉండే విద్యార్థులకు ఆటలు మానసిక ఉల్లాసం ఇవ్వటంతో పాటు శారీరక ధారుడ్యాన్ని ఇస్తాయని, నాయకత్వ లక్షణాలు పెంచుతాయని తెలిపారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విజేతలకు జనవరి 26న బహుమతులు ప్రధానం చేయటం జరుగుందని తెలిపారు.

యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి

విజయవాడ : డిసెంబర్ 21న తిరువూరులో జరగనున్న యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాసరావు, ఎ సుందరయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సమావేశాల కరపత్రాన్ని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ.. ఈ సమావేశాల్లో విద్యారంగ పరిణామాలు మీద చర్చ, ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు, పిఆర్సి, ఐఆర్, బోధనేతర సమస్యలు తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏఎన్ కుసుమకుమారి, రాష్ట్ర కార్యదర్శి ఎస్వీ మనోహర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత పిళ్ళా శ్రీనివాస్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : టిడిపి నాయకులు, ప్రముఖ న్యాయవాది పిళ్ళా శ్రీనివాసరావు (పిసి) మాతృమూర్తి పిళ్ళా నూకమ్మ (78) కన్నుమూశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్న ఆమె గురువారం రాత్రి తన స్వగృహంలో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, పలువురు న్యాయవాదులు, వివిధ సంఘాల ప్రతినిధులు, బంధుమిత్రులు తరలివచ్చి నూకమ్మకు నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. కాగా, నూకమ్మ అంతిమయాత్ర శనివారం ఉదయం విజయవాడ వన్‌టౌన్ గొల్లపాలెం గట్టు ఆర్‌సిఎం చర్చ్ వద్ద ఉన్న ఆమె స్వగృహం నుంచి బయలుదేరుతుందని ఆమె కుమారుడు పిళ్ళా శ్రీనివాసరావు తెలియజేశారు.

వివిధ వేషధారణల్లో విద్యార్థులు

భళా.... గన్నవరం బాలోత్సవం

- కట్టిపడేసిన కళా ప్రదర్శనలు
- ఆకట్టుకున్న విద్యార్థుల సృజనాత్మకత
- 54 పాఠశాల నుండి 2 వేల మందికిపైగా భాగస్వామ్యం
- 32 ఈవెంట్లలో ప్రతిభను చాటిన చిన్నారులు

బహుమతులు సాధించిన విద్యార్థినులతో నిర్వాహకులు

విద్యార్థినుల నృత్యాలు

జెండా ఎగురవేస్తున్న దృశ్యం

విద్యార్థినుల నృత్యాలు

విద్యార్థుల నృత్యాలు

ప్రజాశక్తి – గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం బాలోత్సవం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. విద్యార్థులు చదువుతోపాటు కళలు, సంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందించడానికి, వారిలోని సహజ ప్రతిభను వెలికితీయడానికి ముఖ్యమైన వేదికగా నిలిచింది. గన్నవరంలోని శ్రీమతి వేములపల్లి లక్ష్మీ అన్నపూర్ణమ్మ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నాలుగో బాలోత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. పాఠశాల హెచ్ఎం కొడాలి పార్వతి జాతీయ పతాకాన్ని, గన్నవరం బాలోత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గన్నే వెంకట్రావు బాలోత్సవం పతాకాన్ని ఆవిష్కరించారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని 54 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి రెండు వేల మందికిపైగా విద్యార్థులు ఈ బాలోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శించిన కళారూపాలు, వారి సృజనాత్మకత అందరినీ కట్టిపడేశాయి. కాట్రగడ్డ రవీంద్ర, ముక్కామల సురేంద్ర బాబు, పుణ్యా చారిటీస్, కడియాల రాఘవరావు పేర్లతో ఏర్పాటు చేసిన నాలుగు వేదికలపై 32 రకాల ఈవెంట్లను నిర్వహించారు. చిత్రలేఖనం, స్పాట్ డ్రాయింగ్, వ్యాసరచన, స్పెల్–బి (ఇంగ్లీష్), మ్యాత్స్, మెమరీ టెస్ట్, వక్తృత్వం, పద్యం భావం, తెలుగులో మాట్లాడడం, కథ చెప్పడం, క్విజ్ వంటి ఈవెంట్లు నిర్వహించారు. అలాగే ఏకపాత్రాభినయం, విచిత్ర వేషధారణ, క్లాసికల్ డాన్స్, దేశభక్తి గీతాలు, జానపద నృత్యం, కోలాటం, మైమ్, ఫ్యాన్సీ డ్రెస్ వంటి కళారూపాలను ప్రదర్శించారు.

పిల్లల ఆటలకు ఉత్తమ వేదిక బాలోత్సవం : ఎంఎల్ఎ యార్లగడ్డ

పిల్లల ఆటల పాటలకు ఉత్తమ వేదికగా బాలోత్సవం నిలుస్తుందని గన్నవరం ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం బాలోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఆట పాటలు, కళలు పిల్లలకు అవసరమన్నారు. విద్యతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి బాలోత్సవం దోహదపడుతుందన్నారు. ప్రతిభకు పదును పెడితే భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరతారన్నారు. గన్నవరం ప్రాంతంలో ఉపాధి అవకాశాల మెరుగుదలకు కృషి చేస్తానన్నారు. విజయవాడ బాలోత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో సవాళ్లను ఎదుర్కోవడానికి కళలు, స్నేహ ముఖ్యమన్నారు. విద్య తరగతి గదులకు మాత్రమే పరిమితం కాకూడదన్నారు. కళారూపాలు, ఆటలు, పాటలు, విహార యాత్రలు పిల్లల ఎదుగుదలకు, వారిలో నైపుణ్యం మెరుగుదలకు దోహదపడతాయన్నారు. గన్నవరం సర్పంచ్ పాలడుగు వెంకట రామవరప్రసాద్ (నాని), గన్నవరం మాజీ సర్పంచ్ గూడపాటి తులసీ మోహన్, ఎంపిటిసి పడమట రంగారావు, ఎంపిడిఒ తుమ్మల స్వర్ణలత, సిడిపిఒ మంగమ్మ పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

ముక్కామల సురేంద్ర బాబు ప్రాంగణంలో బాలోత్సవం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలుగా మొత్తం 286 మంది నిలిచారు. మండలాల స్థాయిలో గన్నవరం అత్యధిక బహుమతులు సాధించి మొదటి స్థానం పొందగా, ఉంగుటూరు రెండో స్థానంలో, బాపులపాడు మూడో స్థానంలో నిలిచాయి. పాఠశాలల స్థాయిలో గన్నవరం ప్రవంతి హైస్కూల్ అత్యధిక బహుమతులు సాధించింది. ఈ కార్యక్రమంలో పుణ్యా ఛారిటీస్ కార్యదర్శి జాస్తి విజయ భూషణ్ కుమార్, మానవత సంస్థ ఛైర్మన్ మడుపల్లి బాలకృష్ణ, ముక్కామల సురేంద్ర బాబు కుమార్తె పూర్ణిమ, బాలోత్సవ కార్యనిర్వాహక అధ్యక్షులు గన్నే వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్, బాలోత్సవం ఉపాధ్యక్షులు అనుమోలు వెంకటేశ్వరరావు, మరీదు వరప్రసాద్, దాసరి నవభారతి, కార్యక్రమ నిర్వాహణ సమితి సభ్యులు పి.జగతి, పి. ప్రసాదరావు, కొల్లి సత్య జగదీశ్వరరావు, కొమ్మినేని మధుసూదనరావు, ఎస్.ఆచల రాజశేఖర్, ఎన్.సిహెచ్.వి. రాయుడు, సి.మాధవి, ఉడతా రామకృష్ణ, వీసం ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. పద్మజ లేబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ తాన్నా పూర్ణ చంద్రరావు ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు.

సిఐటియు మహాసభ గోడపత్రిక ఆవిష్కరణ

విజయవాడ : సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల పిలుపునిచ్చారు. పెనుగంచిప్రోలు మండలం సిఐటియు కార్యాలయం వద్ద మహాసభ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.కమల మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వర్తింపజేయాలని, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ,పెన్షన్ వంటి సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనుగంచిప్రోలు మండల కన్వీనర్ ద్వారా నాగేశ్వరరావు,, శేషగిరి, ఆశ వర్కర్స్ సీనియర్ నాయకులు కావ్య నూరాబీ, మధ్యాహ్నం భోజ,నం యూనియన్ నాయకులు రాణి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు..

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చందర్లపాడు: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని చందర్లపాడు మాజీ జెడ్పిటిసి, కోనాయపాలెం పీఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్ అన్నారు. చందర్లపాడు మండలం కోనాయపాలెంలో పీఏసిఎస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వాసిరెడ్డి ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ ఉలవలపూడి వెంకటరత్నం, బ్యాంక్ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం అల్లూరు సెక్షన్ పరిధిలోని 25 గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆర్.రవికిషోర్, పి.విజయకుమారి ఆధ్వర్యంలో 80 మంది అధికారులు 40 బృందాలుగా ఏర్పడి 3000 సర్వీసులు తనిఖీ చేశారు. అనుమతి లేకుండా అధిక లోడు వాడుతున్న 300 సర్వీసులను గుర్తించి రూ.4 లక్షల అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికిషోర్ మాట్లాడుతూ వినియోగదారులందరూ తమ ఆధీనంలో ఉన్న విద్యుత్ మీటర్లకు సీల్ తప్పనిసరిగా ఉండేటట్లు చూడాలన్నారు. విద్యుత్ చౌర్యం నేరమని, ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే వెంటనే ఫోన్ నెంబర్‌లకు 8331014951, 8331020537 సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ లు నాగేశ్వరరావు, స్టాలిన్ కుమార్, సుధాకర్, శ్రీనివాస్, గురుకిషోర్, ఏఈ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం కొండూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను ప్రత్యక్షంగా తెలుసుకుని, వీలైనంత త్వరగా పరిష్కరించడం ఈ దర్బార్ ప్రధాన లక్ష్యమని (తాతయ్య) తెలిపారు.ఈ దర్బార్‌లో మొత్తం 24 అర్జీలు స్వీకరించారు. అనంతరం మండలంలోని దామూలూరు, కొణతమాత్మకూరు, మాగల్లు, రామిరెడ్డిపల్లి, రుద్రవరం గ్రామాలకు చెందిన ఐదుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు.

కిడ్నీ వ్యాధి బాధితుల ధర్నా

ప్రజాశక్తి-ఎ.కొండూరు : కిడ్నీ వ్యాధి సమస్యలతో బాధపడుతున్న గిరిజనులను కాపాడాలని కోరుతూ సిపిఎం, గిరిజన సంఘం, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద కిడ్నీ వ్యాధి గ్రస్తులు ధర్నా నిర్వహించారు. ధర్నాలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ పాల్గొని మాట్లాడుతూ.. 2017 నుండి కిడ్నీ వ్యాధిని పూర్తిగా నివారించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పోరాడుతున్నామని, ప్రభుత్వాలు అరకొర పనులు చేస్తున్నారే తప్పా పూర్తిగా నివారణకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మూడేళ్ల క్రితం ప్రారంభించిన కృష్ణా వాటర్ పైప్‌లైన్ పనులు నత్త నడకన సాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా కిడ్నీ మరణాలు అరికట్టలేకపోతున్నారని విమర్శించారు. ఒక్క నెల రోజుల్లో మండలంలో 20 మంది కిడ్నీ వ్యాధితో చనిపోయారన్నారు. ఈ ప్రాంతంలో కిడ్నీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తే గిరిజనులకు, ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. వ్యాధిని ప్రారంభలోనే గుర్తించి మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు. మండలంలో అందరికి స్క్రీనింగ్ టెస్టులు చేసి మందులు, పౌష్టిక ఆహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కిడ్నీ వ్యాధి ఉన్న వారందరికీ రూ.10 వేలు పెన్షన్ ఇవ్వాలని, డయాలసిస్ చేయించుకుంటున్న రోగులకు రూ.20 వేల పెన్షన్ ఇవ్వాలని, వ్యాధి బారిన పడి చనిపోయిన వారికి ఆర్థిక సాయం అందించాలని, కిడ్నీ వ్యాధితో చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కె.లక్ష్మీకి అందజేశారు. తమ డిమాండ్లను పరిష్కరించకుంటే కిడ్నీ బాధితులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నాలో సిపిఎం ఎ.కొండూరు మండల కార్యదర్శి పానెం ఆనందరావు, సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరావు, గిరిజన నాయకులు మురళీకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు కుమార్ నాయక్, భూక్యా బిచ్చా, జమలమ్మ, భరోతు కేవళ, డి.చిన్న లక్ష్మారెడ్డి, ఎస్.ఆనందరావు, బాలు, కిడ్నీ బాధితులు పాల్గొన్నారు.

బాలోత్సవం కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరువూరు : జనవరి 3న జరగనున్న తిరువూరు బాలోత్సవం (4వ పిల్లల పండుగ) కరపత్రాలను మండల విద్యాశాఖాధికారులు ఎ.శ్యామ్ సుందరరావు, పి.సత్యనారాయణ రాజు శుక్రవారం అభ్యుదయ పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించేందుకు బాలోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. జనవరి 3న శ్రీవాహినీ ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న ఈ బాలోత్సవంలో 32 అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరువూరు బాలోత్సవ కమిటీ సభ్యులు ఎం.హరికృష్ణ, కె.పాపారావు, పి.శీనయ్య, ఎం.రమేష్, పి.వెంకటస్వామి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మైలవరం : విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా మండల పరిధిలోని సంద్రాల, గణపవరం విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో కరెంటు నిలిపివేయడం జరుగుతుందని గణపవరం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ సిహెచ్ రామ్మోహనరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయటం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం ఎల్లంకి గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌లో మధ్యాహ్న భోజనం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ఉపాధ్యక్షురాలు పార్వతి, సిఐటియు మండల కన్వీనర్ లాల్ అహ్మద్ గౌస్.. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ నుండి తప్పుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం నిధులను ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలకు చెలిస్తుందని తెలిపారు. ఇప్పటిదాకా ఈ పథకంలో సేవలు అందిస్తున్న పేద మహిళలు ఉపాధి కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో వంట షెడ్లను శాశ్వత ప్రతిపాదికనగా నిర్మించి ఒక్కో విద్యార్థికి కనీసం రూ.20 రూపాయల చొప్పున మెనూ ఛార్జీలు చెల్లించాలని, స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు ఈ పథకాన్ని అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని కోరారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహం నింపేందుకు ఆటల పోటీలు తోడ్పడతాయని మండల విద్యాశాఖ అధికారి ధారావతి రవీంద్ర నాయక్ అన్నారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. కాకాని వెంకటరత్నం ఉన్నత పాఠశాలలో ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇదే ఉత్సాహంతో నూరు శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జలజ, నక్క బాబురావు వ్యాయామ ఉపాధ్యాయులు వేగినేటి వెంకటరమణ, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతపై అవగాహన అవసరం : జడ్జి

ప్రజాశక్తి- నందిగామ : ప్రజలందరూ ఆరోగ్య భద్రతపై అవగాహన కలిగి ఉండి సుఖవంతమైన జీవితాన్ని గడపాలని నందిగామ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి వందన తెలిపారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా నందిగామ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా జడ్జి వందన పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత ప్రమాణాలు పాటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యం పై అనేకమైన పథకాలు ప్రవేశపెట్టారని ప్రజలందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గవర్నమెంట్ హాస్పటల్ డాక్టర్ సింధూర, సంజీవని హాస్పటల్ డాక్టర్ బొగ్గవరపు దివ్య, ఆయుర్వేదం డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ ఆహారాన్ని తగ్గించాలని, ఆర్గానిక్ వెజిటేబుల్ ఆహారాన్ని తీసుకోవాలని, ప్రతి నెల హెల్త్ చెకప్ చేయించుకోవాలని కోరారు. నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాబు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, బార్ కౌన్సిల్ సభ్యులు వేల్పుల కిషోర్, నందిగామ గవర్నమెంట్ హాస్పటల్ కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా సీతమ్మ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన మల్లెల సీతమ్మ నియమితులయ్యారు. వైస్ చైర్మన్‌గా బండిపాలెం గ్రామానికి చెందిన అడుసుమిల్లి ప్రభాకర్‌ను నియమించారు. గత కొంతకాలంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సి కేటగిరి నుండి ఓసికి కేటాయించారు. దీంతో కొంత మంది దళిత నాయకులు హైకోర్టును ఆశ్రయించడంతో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సి మహిళకు కేటాయించాలని తీర్పు ఇచ్చింది. దీంతో ఎటకేలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్సి మహిళకు దక్కింది. దీంతో ఈ వివాదానికి తెరపడింది.

నేడు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని కె అగ్రహారం, ముత్యాల గ్రామాలకు శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఎఇ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-జి.కొండూరు : కవులూరులోని భోగినేని రాజగోపాల్ రావు, పుష్పవతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు డి.దుర్గాదేవి ఆధ్వర్యంలో యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు హెచ్ఎం జి.వి.రామకృష్ణారావు మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకోవాలని కోరారు.

బీటెక్ విద్యార్థికి అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : హైదరాబాదులో దారుణ హత్యకు గురైన పెనుగంచిప్రోలుకు చెందిన బీటెక్ విద్యార్థి కాకాని శ్రావణశ్రాయి అలియాస్ శివకు కన్నీటి వీడ్కోలు పలికారు. మేడ్చల్ జిల్లా మైసమ్మ గూడెం పీటర్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న శివ రెండు రోజుల క్రితం దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులు శుక్రవారం తెల్లవారు జామున పెనుగంచిప్రోలుకు తీసుకొచ్చారు. కుటుంబ సభ్యుల సమక్షంలో సాయంత్రం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. హత్యకు పాల్పడిన నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై బాధిత కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

స్వెట్టర్లు పంపిణీ

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం జుజ్జూరు మండల కేంద్రంలో పదవ తరగతి విద్యార్థులకు తుమ్మేపల్లి శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో శుక్రవారం స్వెటర్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత అధికంగా ఉండడంతో విద్యార్థులు అవస్థలు పడుతుండటాన్ని గమనించిన వెన్నెల ఎడ్యుకేషన్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్ దేవరకొండ శ్రీనివాసరావు తన మిత్రుడు శ్రీనివాసరావు (కర్నూలు) సాయంతో స్వెటర్లు అందజేశారు.

15న గుడివాడలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : వెనిగండ్ల ఫౌండేషన్, రెడ్సన్ ఫౌండేషన్, ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 15 సోమవారం గుడివాడ ముగ్గు బజార్ సెంటర్, రెడ్సన్ ఫౌండేషన్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ యం. నవీన్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెట్రో, లూకాస్ టీవీఎస్, వరుణ్ మోటార్స్, వన్ మోర్ గోల్ ప్రైవేట్ లిమిటెడ్, జోయలుక్కాస్ జ్యువెలరీ, ఇన్నుమెంట్స్, ఇన్నోవ్ సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు 25కి పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ దేవరపల్లి విక్టర్ బాబు, స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్. పి. నరేష్ కుమార్‌లు తెలిపారు. ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 9666115251, 9000111921 నంబర్లను సంప్రదించాలన్నారు.

బందరు నుండి అజ్మీర్‌కు ప్రత్యేక రైలు : ఎంపి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ఉర్సు పండుగ సందర్భంగా భక్తుల ప్రయాణాన్ని సులభతరం చేయ డానికి దక్షిణ మధ్య రైల్వే అధికారులు మచిలీపట్నం-అజ్మీర్ మధ్య ప్రత్యేక రైలును నడపనున్నారని మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి ఒక ప్రకటనలో తెలిపారు. అజ్మీర్‌లోని ఉర్సుకు హాజరయ్యే భక్తులకు సౌకర్యవంతనికి ఈరైలును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైలు నెంబర్ 07274 మచిలీపట్నం నుండి డిసెంబర్ 21వ తేదిన ఉదయం 10 గంటలకు బయలుదేరి 23వ తేది సాయంత్రం 3.30 గంటలకు అజ్మీర్ చేరుతుందన్నారు. అజ్మీర్ లో ఉర్సు ఉత్సవాలు డిసెంబర్ 24,25,26,27 తేదిలలో జరుగుతుందని, తదుపరి డిసెంబర్ 28వ తేదిన రైలు నెంబర్ 07275 ఉదయం 8.25 గంటలకు బయలుదేరి, డిసెంబర్ 30వ తేది ఉదయం 9.30 గంటలకు మచిలీపట్నం చేరుతుందన్నారు.

కండ్లకలకను అశ్రద్ధ చేయొద్దు

ప్రజాశక్తి-నాగాయలంక : మండలంలోని సొర్లగొంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంగమేశ్వరం గ్రామంలో సంచార వైద్య చికిత్స కేంద్రాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొర్లగొంది ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ కొడాలి 70 మందిని పరీక్షించి గ్రామంలోని బీపీ, షుగర్, థైరాయిడ్, జ్వరం, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరం వద్దకు రాలేని వారి ఇళ్లకు వెళ్లి పరీక్షించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కండ్లకలకను అశ్రద్ధ చేయవద్దని హితవు పలికారు. కండ్లకలక అంటే కంటిలోని తెల్లటి భాగాన్ని కప్పి ఉంచే పలుచని పొర (కండ్లకలక) వాపు లేదా ఇన్ఫెక్షన్. ఇది వైరస్, బ్యాక్టీరియా, అలెర్జీలు లేదా రసాయనాల వల్ల వస్తుందన్నారు. సంగమేశ్వరం ఎంఎల్‌హెచ్ పివి సంధ్య శ్రీ, ఏఎన్ఎం కే కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలతో ఆర్థిక స్థిరత్వం : సెర్ప్ అడిషనల్ సిఇఒ

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామాల్లో డ్వాక్రా సంఘాల నిర్వహణ సజావుగా చేపట్టి, సంఘాలను పటిష్టప రచాలని సెర్ప్ అడిషనల్ సీఈవో శ్రీరాములు నాయుడు తెలిపారు. చల్లపల్లి మండల వెలుగు కార్యాలయంలో గ్రామైఖ్య సంఘ ప్రతినిధుల(మండల సమాఖ్య ఈసీ సభ్యులు)కు జరిగిన ఎంసీఎల్ఎఫ్ (మోడల్ క్లస్టర్ లెవల్ ఫెడరేషన్) నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ఆవసరాన్ని ప్రతిఒక్కరూ తెలుసుకోవాలనీ, సంఘాల ద్వారా ఎన్నో కుటుంబాలు ఆర్థిక స్థిరత్వాన్ని, స్వయం ఉపాధిని పొందాయన్నారు. సంఘంలో మహిళలు కలిసిమెలసి ఉండాలనీ, తోటివారికి కష్టం వచ్చినప్పుడు అండగా నిలవాలనీ, పేదవారుంటే పదిమంది సభ్యులున్నా అదనంగా చేర్చుకోవాలని సూచించారు. ప్రతి వారం సమావేశాలు నిర్వహించాలనీ, సంఘాన్ని పటిష్టంగా ఉంచాలన్నారు. రాబోయే ఐదేళ్లలో గ్రామసంఘాలు, మండల సంఘాలు ఏవిధంగా ఉండాలన్న విషయమై ఎంసీఎల్ఎఫ్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ వై.హరిహరనాథ్, అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, డీపీఎంలు ఎన్.సత్యభామ, పి.మధు, చల్లపల్లి ఏపీఎం కె.శ్రీనివాస్, సీసీలు కె.ఏసుదాసు, పి.పరంజ్యోతి , జి.సువర్ణకుమారి పాల్గొన్నారు.

నృత్య శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-మొవ్వ: కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, కేంద్ర సంగీత నాటక అకాడమీ డైరెక్టర్ కళా రత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యంలో మూడు రోజుల పాటు నిర్వహించే నత్య శిక్షణ తరగతులను అకుంఠత దీక్షతో అభ్యసించి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. కూచిపూడి శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్‌లో మూడు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా తరగతులను శుక్రవారం ఆమెజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి ఉపాధ్యక్షులు పసుమర్తి నారాయణమూర్తి, మొవ్వ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య,కూచిపూడి రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు కొండవీటి అమరబాలేశ్వరరావు, జగన్నాథరావు, డాక్టర్ వసంత్ కిరణ్ తో పాటు నిర్వాహకులు పాల్గొన్నారు.

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో ఎస్ఆర్‌జిఇసి జట్టుకు మొదటి బహుమతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ఏఐసిటిఇ సంయుక్తంగా నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 జాతీయస్థాయి గ్రాండ్ ఫినాలేలో మొదటి బహుమతి వచ్చింది. దేశవ్యాప్తంగా 68,766 జట్లు నమోదు చేసుకోగా, వాటిలో 1,360 జట్లు మాత్రమే ఫైనల్‌కు ఎంపికయ్యాయి. దీనిలో 271 మందికి ప్రథమస్థానం రాగా, అందులో ఎస్.ఆర్.జి. ఈ.సి ఒకటి. వ్యవసాయం, ఆహార సాంకేతికత విభాగంలోని ఎస్ ఐ హెచ్25126 - ఎ స్టూడెంట్ ఇనోవేషన్ ఇన్ అగ్రికల్చర్‌అండ్ ఫుడ్ టెక్ సమస్య ప్రకటనకు 500 జట్లు దరఖాస్తు చేసుకోగా, 5 జట్లు మాత్రమే తుది రౌండ్‌కు ఎంపికై గ్రాండ్ ఫినాలే సెంట్ జోసఫ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, చెన్నైలో పాల్గొన్నారు. ఈ కేటగిరీలో శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ విద్యార్థుల జట్టు "ఉద్భవ్ 3" తమ ప్రాజెక్టు "చిక్కు వివేక ఆధారిత గుడ్డు లింగ నిర్ధారణ వ్యవస్థ" తో జాతీయ స్థాయిలో మొదటి బహుమతి సాధించింది. విజేతలకు 75,000 రూపాయల ప్రైజ్ మనీ ప్రదానం చేశారు. కళాశాల ఛైర్మన్ డా.నాగేశ్వరరావు వల్లూరుపల్లి, సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ సత్యనారాయణ రావు వల్లూరుపల్లి, కో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రామకష్ణ వల్లూరుపల్లి, కళాశాల ప్రిన్సిపాల్ డా.బుర్రా కరుణ కుమార్, డైరెక్టర్ డా.పి.సిద్ధయ్య తదితరులు అభినందించారు.

పాఠశాలను పరిశీలించిన ఎంపి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను శుక్రవారం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సందర్శించారు. పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన రోడ్లను, బాస్కెట్బాల్ గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ ఫాదర్ డేవిడ్ రాజుతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అభివద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల ప్రిన్సిపల్ శిబి ఆంటోనీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

డిఇఒను కలిసిన కైతేపల్లి దాస్

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణాజిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వై. వి.సుబ్బారావును తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. మచిలీపట్నంలో పాఠశాలలో డీఈవోను కలిసి ఉపాధ్యా యులకు ఉన్న వివిధ సమస్యలను త్వరగా పరిష్కరిం చాలని కోరారు. నేతలు బొకినాల కృష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గుడ్లవలేరు : సమస్యలను పరిష్కరిం చేందుకే గ్రామగ్రామాన ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండలంలోని విన్నకోట గ్రామంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహించిన ఎమ్మెల్యే రాము ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. ప్రజా దర్బార్లో పాల్గొన్న విన్నకోట పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సమస్యలపై 119 అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. ముందుగా గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో రూ.11 లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా మార్క్ ఫేడ్ అధ్యక్షుడు బండి రామకష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాబయ్య చౌదరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,డిసి ఆంజనేయులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు :** పెనమలూరు నియోజకవర్గంలోని పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి స్థానిక ఎంఎల్ఎ బోడే ప్రసాద్ శుక్రవారం వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తన కార్యాలయానికి నేరుగా వచ్చి అర్జీలు అందించాలన్నారు.

చేపల చెరువుల సాగుకు పూర్తి అనుమతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని విన్నకోట గ్రామంలో ఆవులుదొడ్డిలోని సాగు చేస్తున్న చేపల చెరువులకు ప్రభుత్వం నుంచి పూర్తి అనుమతులు ఉన్నాయని రైతులు తెలిపారు. కొంతమంది ఈ చెరువుల రైతులకు అనుమతులు లేవని చెప్పే మాటలను నమ్మవద్దు అని హితవు పలికారు. బడాబాబులు ఎవరు భూములను ఆక్రమించుకోలేదని, లీజుకు తీసుకున్న లీజ్‌దారుడే బీడు బారిన భూములను బాగు చేసుకుని సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ చెరువుల రైతులకు సంబంధించి ఉపసభాపతి రఘురాం కృష్ణంరాజు, మాజీ ఐఏఎస్ పివి రమేష్‌లపై వచ్చిన వాదనలన్నీ అవాస్తవమని రైతులు తేల్చి చెప్పారు.

మంత్రిని సత్కరిస్తున్న దృశ్య ం

మంత్రి సుభాష్‌కు సత్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆరవ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఏపీపీగా నియమితులైన కర్ర సుధాకర్, అవనిగడ్డ రాజశేఖర్ స్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజామోహన్‌రావు (కన్నయ్య) శుక్రవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు సమక్షంలో విజయవాడలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాదపూర్వకంగా కలిసి, తమ నియామకాలకు సహకరిం చినందుకు వారు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు బండే శ్రీనివాసరావు, పర్చూరి దుర్గాప్రసాద్, బండే రాఘవ, అడపా శ్రీనివాసరావు, మేడికొండ విజయ్, కోటసాయి, గొల్లపూడి శ్రీనివాసరావు, కె. గోవిందు పాల్గొన్నారు.

'విశ్వభారతి'లో క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - గుడివాడ : విశ్వభారతి వైజ్‌పుడ్స్‌లో శుక్రవారం 8వ క్రీడాదినోత్సవం వేడుకలను వైభవంగా నిర్వహించారు. తొలుత ముఖ్య అతిథిగా పాల్గొన్న శల్య శస్త్ర నిపుణులు డా॥ అవినాష్ క్రీడా ఉత్సావాలను ప్రారంభించి క్రీడా జ్యోతిని ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య ద్వార మాత్రమే ఉత్తమ పౌరులుగా ఎదుగుతామన్నారు. అనంతరం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి, పలుపోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైజ్‌పుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్లు ఆర్.మంజుల, ఆర్.ప్రణీత్, ప్రిన్సిపల్స్, డీన్. సిఇఒ, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య సేవల దినోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ప్రపంచ ఆరోగ్య సేవల దినోత్సవం ను మచిలీపట్నం మండలం లోని సుల్తానగరం గ్రామంలో చిన్నాపురం పిహెచ్‌సి పరిధిలోని హెల్త్ సెంటర్ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ఆరోగ్య కార్యక్రమాల గురించి వివరించారు. ముఖ్య అతిథిగా కష్టాజిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జ్ ఏవి రామకృష్ణయ్య, అడ్వకేట్ సిహెచ్ ముసలయ్య, వైద్యాధికారులు ఘంటసాల లాస్య హరిత కుమారి, బి గాయత్రి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ అరుణ్ ఏఎస్ఐ బి. డి. శేషగిరి ,ఎంపిహెచ్ఈఒ పివి పరమేశ్వరరావు, పీహెచ్ఎన్ వి.మంగతాయారు, హెల్త్ సూపర్వైజర్ సింహాద్రి రాంబాబు, సుల్తానగరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది పాల్గొని గ్రామాల్లో అందుతున్న వైద్య సేవలు గురించి, అలాగే వివిధ చట్టాలు,హక్కుల గురించి వివరిం చారు. ముఖ్యంగా గ్రామాల్లో బాల్య వివాహాలు నివారించాలని, చదువుకునే వయసున్న చిన్న పిల్లలను వెట్టిచాకిరి దూరంగా ఉంచాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వద్దని, పిల్లలు గుట్కా, సిగ రెట్ మద్యపానానికి దూరంగా ఉండేలా చూడాలని సూచించారు.

మహిళల సమస్యలు పరిష్కారానికి కృషి : ఐద్వా

ప్రజాశక్తి-విజయవాడ: స్థానికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నూతన డివిజన్ కమిటీ పని చేయాలని ఐద్వా తూర్పు సిటీ నాయకులు రత్నమాల అన్నారు. కృష్ణలంక 22వ డివిజన్ ఐద్వా మహాసభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం ఐద్వా రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. శానిటేషన్ సమస్య దగ్గర నుంచి డ్రైయినేజి, మంచినీరు, పన్నుల భారాలు, మద్యం తదితర అంశాలపై ఐద్వా నాయకులు, కార్యకర్తలు పరిశీలిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ట్యూషన్ పాయింట్స్, కుట్టుమిషన్ల ద్వారా ఉచిత శిక్షణ తదితర ఉచిత సేవా కార్యక్రమాలు ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పది మందితో ఐద్వా నూతన కమిటీ ఏర్పడింది. డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బత్తుల తవితమ్మ, విజ్జి దమయంతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు కాయల కుమారి, ఎస్‌కె జాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్సీ డ్రస్ పోటీలు

విజయవాడ రూరల్ : సృజనాత్మకత, స్వీయ వ్యక్తీకరణ అభివృద్ధికి ఫ్యాషన్ దోహదపడుతుందని రవీంద్ర భారతి విద్యాసంస్థల చైర్మన్ వీరమాచినేని వంశీకృష్ణ భావించారు. మండలంలోని నున్న బ్రాంచ్ లో శుక్రవారం బాల బాలికలకు విచిత్ర వేషధారణ, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల, స్టాఫ్ చొరవను అభినందించారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఏవో సరళ, జోనల్ ఇన్చార్జ్ రమేష్, స్టాఫ్.. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంబి స్టేడియం అభివృద్ధికి వినతి

విజయవాడ : మాకినేని బసవ పున్నయ్య స్టేడియాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించొద్దని విజ యవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావుకు డివైఎఫ్ఐ సెంట్రల్ సిటీ కార్యదర్శి నిజాముద్దీన్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ.. స్టేడియాన్ని ప్రైవేట్ వ్యక్తులకు, కార్యక్రమలకు ఇవ్వకూడదని తెలిపారు. పండుగ, వేసవి సెలవుల్లో క్రీడాకారులకు, పిల్లలకు అడుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, క్రికెట్, వాలీబాల్, హాకీ ఆడుకునే రీతిలో స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మల్లీ.. క్రీడాకారులు అంజి, రామ్, శ్రీను, సునీల్, భాస్కర్, ఆనంద్, షాకిర్, క్రాంతి, రమేష్, అశోక్, పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎంఎస్ బేగ్

ప్రజాశక్తి – విజయవాడ సిటీ : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎంఎస్ బేగును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బేగ్.. ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ఉన్నారు. బేగ్ తండ్రి ఎంకె బేగ్.. 1989లో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యేగా పని చేశారు.

విజయంత పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి – ఎడ్యుకేషన్ : విజయవాడలోని పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం జరగబోయే ఎన్‌సిసి గ్రూప్ 4(ఎ) బెటాలియన్ ఫెస్ట్ విజయంత పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేశ్, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, డైరెక్టర్ వేమూరి బాబూరావు, ఈవెంట్ కన్వీనర్, ఎన్‌సిసి 4ఎ బాలికల విభాగం ఎఎన్ఓ లెఫ్టినెంట్ డాక్టర్ సిహెచ్.వి.రోహిణి కుసుమ శుక్రవారం విడుదల చేశారు. విజయంత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ బలిందర్ సింగ్ పాల్గొంటారు. 20 జూనియర్ వింగ్ స్కూళ్లు, ఆరు సీనియర్ వింగ్ కళాశాలలు, మొత్తం మూడు వేల మంది క్యాడెట్లు ఈ విజయంత కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

క్విక్ కామర్స్‌తో శాంసంగ్ భాగస్వామ్యం

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్ : అతిపెద్ద కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ 'ఇన్‌స్టామార్ట్'తో భాగస్వామ్యాన్ని ప్రకటించిందని శాంసంగ్ బిజినెస్ డైరెక్టర్ రాహుల్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా ప్రధాన నగరాల్లో గెలాక్సీ ఉత్పత్తులను తక్షణమే అందుబాటులోకి తీసుకురానుందని, ఈ సహకారం ద్వారా శాంసంగ్ తన విస్తృతమైన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, వేరబుల్స్, యాక్సెసరీలకు వేగవంతమైన, అనుకూలమైన యాక్సెస్‌ను అందిస్తుందని తెలిపారు.

రేషన్ బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు

- **జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) అమలుకు సంబంధించి విస్తృత తనిఖీలు నిర్వహించాలని.. ఎక్కడైనా పక్కదారి పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ హెచ్చరించారు. జేసీ ఇలక్కియ శుక్రవారం ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరు, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వను అరికట్టే విషయాలపై జిల్లా పౌర సరఫరా శాఖ సిబ్బంది, రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమన్వయ శాఖల అధికారుల బందాలు బోర్డర్ చెక్ పోస్ట్ కు వచ్చే వాహనాలు, కోళ్ల ఫారాలు, చేపల చెరువులను విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పంపిణీ చేసే బియ్యాన్ని వినియోగిస్తే 6ఏ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని అందరు ఎల్‌పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించి గ్యాస్ పంపిణీ తీరుపై సమీక్షించారు. గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన డెలివరీ బాయ్స్ వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడటం ముఖ్యమన్నారు. గ్యాస్ ధర కంటే ఎక్కువ మొత్తం వసూలు చేసినట్లు తేలితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ ఇలక్కియ స్పష్టం చేశారు.

బాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి – విజయవాడ సిటీ: భవానీపురం ఊర్మిళానగర్‌లో బాడ్మింటన్ పోటీలను పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ప్రారంభించారు.. కూటమి నేత దుర్గేశుల హస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక హెచ్ వో కన్వెన్షన్ వద్ద డబుల్స్ అవుట్ డోర్ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.. మూడు రోజుల పాటు వివిధ విభాగాల్లో ఈ పోటీలు జరగనున్నాయి.. బాడ్మింటన్ కోర్టులో కూటమి నాయకులు పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అబ్దుల్ ఖాదర్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

'పిపిపి'పై విమర్శలు తగదు : సౌమ్య

ప్రజాశక్తి– నందిగామ : వర్తమాన అవసరాల దృష్ట్యా వైద్య సేవలను వేగంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం దూరదృష్టితో కూడిన పబ్లిక్–ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానాన్ని ఎంచుకుంటే, దానిపై దుష్ప్రచారం చేయడం సరికాదని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పిపిపి అంటే ప్రైవేటీకరణ కాదన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పిపిపి విధానంపై అర్థరహితమైన విమర్శలు చేస్తున్న మొండితోక జగన్మోహన్ రావు నందిగామ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్లాస్టిక్ రహిత నగరాల లక్ష్యంపై శిక్షణ

ప్రజాశక్తి-విజయవాడ : ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సర్వేక్షన్ వంటి అంశాలపై రిసోర్స్ పర్సన్స్ అవగాహన కల్గి ఉండి, వాటి మెరుగుదలకు కృషి చేయాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ శిక్షకులు హరీష్ పేర్కొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ నగర పరిధిలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్స్‌కు ఎన్‌టిఆర్ కాలనీలోని హోటల్ పార్క్ ఎన్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన ,స్వచ్ఛ సర్వేక్షన వంటి అంశాలపై శిక్షణా తరగతులను శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు చెందిన శిక్షకులు హరీష్ ,డాక్టర్ శ్రీనివాస్ , వెంకటేశ్వర్ రావు రిసోర్స్ పర్సన్స్‌కు శిక్షణ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర నోడల్ ఆఫీసర్ శివ నారాయణ శిక్షణ తరగతుల ప్రారంభిస్తూ ప్రతి ఉద్యోగి తమ సామర్థ్యాలను నిత్యం మెరుగుపరుచుకోవాలన్నారు. బెస్ట్ ప్రాక్టీసెస్ నేర్చుకుంటూ తన వత్తిలో తమదైన ముద్రను వేసుకోవాలని కోరారు. ప్రతి రిసోర్స్ పర్సన్ ఈ శిక్షణ తరగతులు వినియోగించుకోవాలన్నారు.

క్రీడాభివృద్ధికి కెపి రావు కృషి

- **14న సత్కారం**

ప్రజాశక్తి – ఎడ్యుకేషన్ : గత 50 సమత్సరాలుగా క్రీడా రంగానికి విశేష కృషి చేసిన కె.పి.రావుకు కృతజ్ఞతా భావంతో పలువురు క్రీడాకారులు, క్రీడా సంఘాలు కలిసి ఈ నెల 14న గోల్డెన్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తోంది. గురునానక్ కాలనీలోని ఎన్.ఎ.సి. కళ్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో కె.పి.రావును పలువురు ఘనంగా సత్కరించనున్నారు. 1975 నుండి నేటి వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నందు 50 ఏళ్ల పాటు క్రీడా రంగ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని పిఈటి అసోసియేషన్ అధ్యక్షులు కరీముల్లా అన్నారు. ఎన్నో ప్రభుత్వాలతో పోరాడి క్రీడా సంస్కరణలు చేశారని అన్నారు.ఎంతో మంది నిరుపేద క్రీడా కారులను ఉత్తములుగా తీర్చిదిద్దడంతో పాటు, పలువురు ఆర్థికంగా తగిన విధంగా సహకారం అందించారు. ఆదివారం 11 గంటలకు జరిగే సత్కార కార్యక్రమానికి క్రీడా రంగ ప్రముకులు, క్రీడాకారులు, పలువురు పాల్గొంటారని అన్నారు.

ఏకపాత్రల పోటీ ప్రారంభం

విజయవాడ : అలనాటి రంగస్థల మహానటుడు గుమ్మడి జయరాజు 14వ వర్ధంతి సందర్భంగా 'గుమ్మడి జయరాజు కళాపీఠం' ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి పౌరాణిక, సాంఘిక, జానపద, చారిత్రక ఏకపాత్రల పోటీ శుక్రవారం స్థానిక గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళావేదికపై ప్రారంభమైంది. వివిధ ప్రాంతాల నుండి 22 మంది కళాకారులు పోటాపోటీగా ప్రదర్శనలు ఇచ్చారు. పద్యాలతో హోరెత్తించారు. 'కళాపీఠం' అధ్యక్షుడు గుమ్మడి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో మోన్ సిగ్నోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్ ముఖ్య అతిథిగా, రెవ. ఫాదర్ దలాసి రవిశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. లెక్కకు మించి అవార్డులు, రివార్డులు అందుకుని మహానటుడిగానే గాక మానవతామూర్తిగా జయరాజు ప్రస్థానం ఆదర్శనీయమని వక్తలు ఉద్ఘటించారు. మొదటి రోజు క్రైస్తవ నాటక ఏకపాత్రల పోటీ జరిగింది. శని, ఆదివారాలు హైందవ నాటకాల ఏకపాత్రల పోటీలు జరుగుతాయని ఓ నిర్వాహక ప్రధాన బాధ్యుడు గుమ్మడి అన్వేష్ తెలిపారు. కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, వేమూరి నాగేశ్వరశర్మ, చింతా వెంకటేశ్వర్లు, గుమ్మడి జీవన్ కుమార్, అగురు త్రినాథ్ నాయుడు, ఇట్టా విరల్ తదితరులు పాల్గొన్నారు. ప్రముఖ హార్మోనిస్టు కొమ్మూరు నాగేశ్వరరావు, కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. మోట్రు ఆంథోనీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

శానిటేషన్‌ను మెరుగుపరచాలి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడనగరంలో శానిటేషన్ మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగరంలోని బందర్ రోడ్డు, వెటర్నిటీ హాస్పిటల్, బెంజ్ సర్కిల్, నిర్మల కాన్వెంట్ జంక్షన్, రమేష్ హాస్పిటల్ జంక్షన్, ప్రాంతాలని పర్యటించిన కమిషనర్ పారిశుద్ధ్య నిర్వహణను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవానీల విరుముడుల సందర్భంగా దుర్గగుడి, పరిసర ప్రాంతాల్లో, ఇతర ప్రాంతాల్లో శానిటేషన్ మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వాహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రతిరోజు రోడ్డులు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. నగర పరిశుభ్రతలో ఎటువంటి లోపం ఉండరాదని పేర్కొనారు. రోడ్డులో డివైడర్ల వద్ద కూడా పరిశుభ్రంగా ఊడవాలని, ప్రతిరోజు ఇంటి వద్దనే వ్యర్థాలను సేకరించాలని అన్నారు తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జెస్సి ఎంపిక

ప్రజాశక్తి – తిరువూరు : ఖేలో ఇండియా కరాటే పోటీలలో నాగార్జున స్కూల్ విద్యార్థిని కొంగల జెస్సి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.నరసింహారావు తెలిపారు. 9వ తరగతి చదువుతున్న జెస్సి రేవంత్ డిఫెన్స్ స్కూల్ అకాడమీలో శిక్షణ తీసుకుని ఈ నెల 9న రాజమండ్రిలో నిర్వహించిన ఖేలో ఇండియా ఉష్ విమెన్స్ లీగ్ లో అండర్– 14 నందు ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్, సర్టిఫికెట్ తీసుకుని రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా జెస్సిని పాఠశాల కరస్పాండెంట్ వి.నాగేశ్వరరావు, చైర్మన్ డిహనుమంతరావు, డైరెక్టర్స్ కె. శేషగిరి రావు టి. సూరిబాబు వైస్ ప్రిన్సిపాల్ ఆర్. సురేష్ అభినందనలు తెలిపారు.

ఫుట్‌బాల్ పోటీలో కౌశిక్ ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక శ్రీ రాజా ఎన్‌విఆర్‌జిఎన్‌ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్థాయిలో పాల్గొనే రాష్ట్ర అండర్‌బి 17 ఫుట్‌బాల్ జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ సతీష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నీ ఇటీవల పల్నాడు జిల్లాలో జరిగాయని, ఈ పోటీలలో తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మాధవరపు కౌశిక్ ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడన్నారు. త్వరలో త్రిపురలో జరిగే ఎస్.జి.ఎఫ్ టోర్నమెంట్లో ఏపీ తరపున పాల్గొంటారన్నారు. కౌశిక్ ను కౌశిక్ ను పాఠశాల దాతలు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.